ntnews.com
నమస్తే తెలంగాణ
బుధవారం 15 నవంబర్ 2023

# 70 ఏండ్లలో జరగని అభివృద్ధి 9 ఏండ్లలో చేశాం

**● మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్**



సమావేశంలో పాల్గొని మాట్లాడుతున్న మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్

బేగంపేట్ నవంబర్ 14: తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత హైదరాబాద్ నగరం ఎంతో అభివృద్ధి చెందిందని సనత్‌నగర్ బీఆర్‌ఎస్ అభ్యర్థి మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ తెలిపారు. సోమవారం రాత్రి బేగంపేట్ డివిజన్ పీజీ రోడ్డులో ఉన్న సిల్వర్ జూబ్లీ అపార్ట్‌మెంట్ వాసుల ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రీన్ దివాలి కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన 75 సంవత్సరాలలో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తొమ్మిదిన్నర సంవత్సరాలలోనే అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు జరిగాయని తెలిపారు. 2014 తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో దేశంలో ఎక్కడ లేని విధంగా అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూ ఆదర్శ రాష్ట్రంగా నిలిపారని వివరించారు. విజన్ కలిగిన నాయకుడే ముఖ్యమంత్రిగా ఉండటం వలన సాధ్యమైందని చెప్పారు. 24 గంటల విద్యుత్ సరఫరా వృద్ధులు దివ్యాంగులకు ప్రతి నెలా పెన్షన్, షాదిముబారక్ క్రింద పేదింటి ఆడపడుచుల పెం డ్లికి లక్ష నూట పదహారు రూపాయల ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. అదే విధంగా మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ కృషితో హైదరాబాద్ నగరంలో ఫ్లైఓవర్‌ల నిర్మాణం, అండర్‌పాస్‌ల ఏర్పాటు రోడ్ల అభివృద్ధి వంటి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. దేశంలో ప్రధాన నగరాలలో హైదరాబాద్ ఒకటిగ నిలిచిందన్నా రు. అదే విధంగా పెద్ద ఎత్తున పెట్టుబడులు వచ్చి రాష్ట్రంలో ఐటీ పరిశ్రమలు, వివిధ రకాల పరిశ్రమలు ఏర్పాటు జరిగి వేలాది మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించబడ్డాయని పేర్కొన్నారు. సనత్‌నగర్ నియోజకవర్గం పరిధిలో కూడా 50 సంవత్సరాలలో జరగని అభివృద్ధిని తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తొమ్మిదిన్నర సంవత్సరాలలో చేసి ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను పరిష్కరించామని తెలిపారు. మరింత అభివృద్ధి కోసం ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో తనను గెలిపించాలని కోరారు. పోలింగ్ రోజు ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో బేగంపేట్ కార్పొరేటర్ టి. మహేశ్వరి, నాయకులు శ్రీహరి పాల్గొన్నారు.

**నిత్యం ప్రజల మధ్యనే ఉంటా..**

తాను నిత్యం ప్రజల మధ్యనే ఉంటానని కేవలం ఎన్నికల సమయంలో మాత్రమే వచ్చే నాయకుడిని కాదని బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. మంగళవారం బేగంపేట్ డివిజన్‌లోని సింధి కాలనీలో ఉన్న సింధి భవన్ సింధి సత్సంగ్ దర్బార్ ఆధ్వర్యంలో నిర్వహించిన దీపావళి వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో ఇక్కడ గెలిచిన వారు ఎన్నికల తర్వాత ప్రజలకు అందుబాటులో ఉండే వారు కాదని అన్నారు. తాను మాత్రం నిత్యం ప్రజలతోనే ఉం టానని విషయం అందరికీ తెలుసనన్నారు. ఎవరికి ఏ అవసరం వచ్చినా తాను ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని అన్నారు. పీజీ రోడ్డు, మినిష్టర్ రోడ్లను తాను వచ్చిన తర్వాత ఎంతో అభివృద్ధి చేశానని తెలిపారు. జరిగిన అభివృద్ధిని చూసి ఓటు వేయాలని సూచించారు. పీజీ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. రోచా భాయ్, సంజయ్, నవీన్,ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

**అభివృద్ధిని చూసి ఓటు వేయండి...**

తెలంగాణ రాష్ట్రంలో గడిచిన తొమ్మిదిన్నర సంవత్సరాలలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలే తిరిగి బీఆర్‌ఎస్ పార్టీని గెలిపిస్తాయని సనత్‌నగర్ బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ తెలిపారు. మంగళవారం బేగంపేట్ డివిజన్‌లోని దేవుడి బస్తీ, తబేలా,వికార్‌నగర్,భగవంతాపూర్‌లలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో అడుగడునా బస్తీ వాసులు ఆయనకు నుదుటన కుంకుమ తిలకం దిద్ది మంగళహారతులతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో బేగంపేట్ కార్పొరేటర్ మహేశ్వరి, నాయకులు శ్రీహరి, అఖిల్ హమ్మద్, నరేందర్‌రావు, శ్రీనివాస్‌గౌడ్, శేఖర్ ముదిరాజ్, సురేశ్‌యాదవ్ పాల్గొన్నారు.


సింధికాలనీ వాసులతో మాట్లాడుతున్న మంత్రి తలసాని


బేగంపేట్‌లో మంత్రి తలసానికి మంగళహారతి ఇచ్చి స్వాగతం పలుకుతున్న మహిళ


బేగంపేట్‌లో ఓటర్లకు అభివాదం చేస్తున్న మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్

## వెంకటేశం స్మారక సాహిత్య పురస్కారాలు అందజేత



నిజాం వెంకటేశం స్మారక సాహిత్య పురస్కారాలు అందజేసిన మిత్ర బృందం

బన్సీలాల్‌పేట్, నవంబర్ 14 : అక్షరాలను ప్రేమించిన రచయిత, సమాజ హితం కోసం మంచి సాహిత్యాన్ని ప్రోత్సహించిన నిజాం వెంకటేశం లాంటి మానవతావాది చిరస్మరణీయుడని పలువురు వక్తలు అన్నారు. ప్రముఖ సాహితివేత్త నిజాం వెంకటేశం జయంతిని పురస్కరించుకుని ఆయన మిత్ర బృందం, కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో పద్మారావునగర్‌లో మంగళవారం నిజాం వెంకటేశం స్మారక సాహిత్య పురస్కారాలు–2023 ప్రదానం ఘనంగా జరిగింది. ముఖ్య అతిథులుగా బీసీ కమిషన్ మాజీ చైర్మన్ బీఎస్. రాములు, సాహితీవేత్తలు వింజమూరి సూర్యప్రకాశ్, ఎ. గంగారెడ్డి, ఆడెపు లక్ష్మీపతి, జూకంటి జగన్నాథం, మలిపెద్ది శంకర్ హాజరయ్యారు. సాహితీరంగానికి వెంకటేశం చేసిన సేవలను, ఆయన వ్యక్తిత్వం గురించి వారు మాట్లాడారు. అనంతరం ప్రముఖ రచయితలు డాక్టర్ వి. త్రివేణి, డాక్టర్ ఎం.దేవేంద్ర, గోపగాని రవీందర్, గజ్జెల రామకృష్ణ, శిర్పి చంద్రశేఖర్‌లకు నిజాం వెంకటేశం స్మారక సాహిత్య పురస్కారాలు–2023 అందజేసి శాలువాతో సన్మానించి, అభినందనలు తెలిపారు. ప్రశాంత్, మాధవి, వెంకటేశం మిత్ర బృందం హాజరయ్యారు.

## తలసానికి మద్దతుగా ఇంటింటి ప్రచారం



రాబోయే ఎన్నికల్లో మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ భారీ మెజారిటీతో విజయం సాధిస్తారని బీఆర్‌ఎస్ ఇన్‌చార్జి జీ.పవన్‌కుమార్‌గౌడ్ అన్నారు. మంగళవారం భోలక్‌పూర్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. తలసాని మహేశ్ యాదవ్, మాజీ కార్పొరేటర్ ఏసూరి సావిత్రి, ఏసూరి మహేశ్, డివిజన్ అధ్యక్షుడు వెంకటేశన్‌రాజు, కార్యదర్శి ఎం. మహేందర్ తదితరులు పాల్గొన్నారు. – బన్సీలాల్‌పేట్




ఇంటింటి ప్రచారంలో అద్భుతమైన స్పందన లభిస్తున్నదని బీఆర్‌ఎస్ నాయకుడు కే లక్ష్మిపతి అన్నారు. బన్సీలాల్‌పేట్‌లో మంగళవారం ముఖ్యనాయకులు సమావేశం నిర్వహించారు. డివిజన్ బీఆర్‌ఎస్ ఎన్నికల ఇన్‌చార్జీ బాల్‌రాజ్ యాదవ్, కృష్ణ ముదిరాజ్, జగదీశ్‌గౌడ్, రవీందర్, అశోక్ చారి ప్రేమ్‌కుమార్ పాల్గొన్నారు. – బన్సీలాల్‌పేట్

## వయోధికుల ఆప్యాయత మరువలేనిది



ఎస్‌ఆర్‌నగర్ వయోధికుల మండలి ప్రతినిధుల ఆప్యాయత మరువలేనిదని మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. తమ ప్రయోజనాలను కాపాడుతున్న బీఆర్‌ఎస్ పార్టీ పట్ల, వ్యకితగతంగా తనపై కూడా ఎనలేని ప్రేమాభిమానాలు చూపుతున్న వయోధికులను ఏనాటికీ మరువబోనని పేర్కొన్నారు. మంగళవారం తనను కలిసేందుకు వచ్చిన వయోధికుల మండలి ఉపాధ్యక్షులు పెరుమాండ్ల లింగమయ్య జన్మదినోత్సవం గురించి తెలుసుకున్న మంత్రి ఆయనను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో మండలి అధ్యక్షులు మాణిక్‌రావు పాటిల్, ప్రతినిధులు సహదేవ్‌గౌడ్, ముత్తారెడ్డి, మాధవరావు, ఇ. శంకర్, బిచ్చప్ప, పండరయ్య ఉన్నారు. – అమీర్‌పేట్, నవంబర్ 14

## మహేందర్ మృతి బాధాకరం..



సనత్‌నగర్ డివిజన్ దాసారం బస్తీకి చెందిన బీఆర్‌ఎస్ నాయకుడు మహేందర్ మృతి బాధాకరమని మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ పేర్కొన్నారు. మంగళవారం ఉదయం దాసారం బస్తీలోని మహేందర్ నివాసానికి చేరుకుని కుటుంబ సభ్యులను ఓదార్చారు. బీఆర్‌ఎస్‌లో చురుగ్గా వ్యవహరించే మహేందర మరణం పార్టీకి తీరని లోటని, మహేందర్ కుటుంబానికి పార్టీ అండగా నిలుస్తుందన్నారు. మహేందర్‌కు నివాళులర్పించిన వారిలో మంత్రితో పాటు మాజీ కార్పొరేటర్ ఎన్.శేషుకుమారి తదితరులు ఉన్నారు. – అమీర్‌పేట్, నవంబర్ 14